శనివారం 12-7-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 391, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com



## ఐదు ఉద్యోగాలకు వెయ్యి మందికి పైగా హాజరు

మిగతా 2లో



పాముతో ఫోటో దిగాలని మిత్రులు బలవంతం

పుట్టినరోజు నాడే పాము కాటు గురై

## యువకుడు మృతి

మిగతా 2లో



## బరువు తగ్గడానికి బ్లాక్ కాఫీ

మిగతా 4లో



## ఆ తెగలో 13 ఏళ్లకే గర్భిణీ

మిగతా 4లో

# నీట్ విచారణ జులై 18కి వాయిదా

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్

ముందడుగు:

నీట్-యూజీ (2024) పరీక్షల అక్రమ వ్యవహారంపై మరోసారి విచారణ చేపట్టిన భారత సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. తొలుత దీనిపై శుక్రవారమే విచారణ చేపడతామని చెప్పినప్పటికీ.. సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు వాయిదాను పొడిగించింది. జులై 8న ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ వ్యవహారంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ స్పందనలు తెలియజేశాయి. ఆ అఫిడవిట్లు అందరు పిటిషన్‌దారులకు ఇంకా చేరలేదు. వాటిని పరిశీలించేందుకు వీలుగా సమయమిస్తూ తదుపరి విచారణ జులై 18కి వాయిదా వేస్తున్నాం' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు.





లీకైన ఆ నీట్ ప్రశ్నపత్రం బిహార్‌లోని ఒక్క పరీక్ష కేంద్రానికే పరిమితమైందని, విస్తృతంగా వ్యాప్తి చెందలేదని కేంద్ర దర్యాప్తు సంస్థ సుప్రీంకోర్టుకు తెలియజేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఇది వ్యాప్తి చెందలేదని పేర్కొన్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన నివేదికను న్యాయస్థానానికి సీల్డ్ కవర్‌లో గురువారం అందజేసింది. నీట్ ప్రశ్నపత్రం లీకైనమాట వాస్తవమని తేలడంతో ఇందులో అవకతవకలు జరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదని సుప్రీంకోర్టు ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, ఇది 23 లక్షల మంది విద్యార్థుల భవితవ్యంతో ముడిపడి ఉన్నందున 'మళ్లీ పరీక్ష' నిర్వహణపై నిర్ణయం తీసుకునేముందు దీని విస్తృతి ఏమేరకు ఉందనే విషయం తెలుసుకోవాలని అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే ఎన్‌టీఏ, కేంద్రంతోపాటు సీబీఐ నుంచి నివేదికలు కోరింది.



# తుపాకీ గురిపెట్టిన ఉగ్రవాదులు

## భోజనం తయారు చేయించుకున్నారని వెల్లడి

ముందడుగు జమ్ముకశ్మీర్

జమ్మూ-కశ్మీర్‌లో సైనిక వాహనంపై మెరుపుదాడికి ముందు ఉగ్రవాదులు స్థానికుల్ని బెదిరించినట్లు తెలుస్తోంది. వారి తలపై తుపాకీ గురిపెట్టి, తమ కోసం భోజనం తయారుచేయించుకున్నారని ఓ జాతీయ మీడియా కథనం వెల్లడించింది. అలాగే దాడి సమయంలో ఉగ్రవాదులు బాడీ కెమెరాలు ధరించి ఉన్నారు. భద్రతా బలగాల నుంచి ఆయుధాల దోపిడీకి ప్రయత్నించారు. అయితే ఆ ప్రయత్నాన్ని మన సైనికులు తిప్పికొట్టారు. గాయపడినా సరే వారికి మాత్రం ఆయుధాలను దక్కనివ్వలేదని సంబంధిత వర్గాలు

మిగతా 2లో

# ఉత్తరప్రదేశ్‌ను వణికించిన పిడుగులు

## రానున్న ఐదు రోజుల్లో యూపీలో భారీ వర్షాలు



ముందడుగు ఉత్తరప్రదేశ్

భారతదేశంలోని పలు రాష్ట్రాలను భారీ వర్షా లు వణికిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో పిడుగుపాటు కారణంగా 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలన్నీ ఒక్క రోజులోనే సంభవించడం గమనార్హం. వీటి కారణంగా మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో


# నేను మాట్లాడటానికి ప్రభుత్వ అనుమతి లేదు

- నిబంధనలు అనుమతించవు క్షమించండి
- ట్రెయినీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ స్పందన

ముందడుగు మహారాష్ట్ర

వివాదాస్పదంగా మారిన ట్రెయినీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ తొలిసారి మీడియా వద్ద స్పందించారు. నాకు ఈ అంశంపై మాట్లాడటానికి ప్రభుత్వ అనుమతి లేదు. నిబంధనలు అనుమతించవు క్షమించండి. మహారాష్ట్రలోని వాసిమ్‌లో కొత్త పాత్ర పోషించడం సంతోషంగానే ఉంది'' అని పేర్కొన్నారు. పుణెలో బ్యూరోక్రాట్‌గా తన పదవిని దుర్వినియోగం చేయడం, ఇతర డిమాండ్లతో

మిగతా 2లో



ముందడుగు
శనివారం, 12-7-2024, హైదరాబాద్.

# తుపాకీ గురిపెట్టిన ఉగ్రవాదులు

మొదటిపేజీ తరువాయి

వెల్లడించాయి. ఓ సైనికుడి చేతికి తీవ్రంగా గాయమైనప్పటికీ తన ఆయుధం జామ్ అయ్యేవరకు ఒక్క చేతితోనే కాల్పులు కొనసాగించడం గమనార్హం.

కరువాకు 150కి.మీ. దూరంలో ఉన్న బద్‌నోతా గ్రామ సమీపంలోని మాచేడీ- కింద్లీ- మల్హార్ రోడ్డులో రెండు సైనిక వాహనాలపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు వారిని దీటుగా ఎదుర్కొనేందుకు ఎదురు కాల్పులు జరిపారు. అప్పటికే ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న జవాన్లు.. మరింత ప్రాణనష్టం జరగకుండా నిరోధించడంతోపాటు ఆయుధాలను ఎత్తుకెళ్లిపోకుండా ఉండేందుకు తీవ్రంగా ప్రతిఘటించారు. ఉగ్రవాదులకు- జవాన్లకు మధ్య రెండు గంటలకుపైగా కాల్పులు జరిగాయని అధికారులు తెలిపారు.

# రూ.65కోట్ల స్కూల్ ఫీజులు తిరిగి చెల్లించండి

## ప్రైవేటు పాఠశాలలకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు

ముందడుగు మధ్యప్రదేశ్:



ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన రూ.కోట్ల మేర ఫీజులను తిరిగి చెల్లించాలని పలు ప్రైవేటు పాఠశాలలకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలను ఉల్లంఘించి ఆ స్కూళ్లు.. ఫీజులను పెంచినట్లు తేలడంతో ఈమేరకు చర్యలకు ఉపక్రమించింది. అధికారుల వివరాల ప్రకారం.. జబల్‌పుర్‌లోని పలు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుంచి అదనపు ఫీజులు వసూలు చేస్తున్నట్లు జిల్లా విద్యాయంత్రాంగానికి ఫిర్యాదులు అందాయి. దీంతో ఓ కమిటీని ఏర్పాటు చేసి.. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలోనే సంబంధిత స్కూళ్ల ఖాతాలను పరిశీలించగా.. 2018-19 నుంచి 2024-25 మధ్యకాలంలో 10 పాఠశాలలు 81 వేలకుపైగా విద్యార్థుల వద్ద నుంచి రూ.64.58 కోట్లమేర ఫీజులను అక్రమంగా వసూలు చేసినట్లు తేలింది. దీన్ని తప్పుపడుతూ.. ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. 10 శాతం కంటే ఎక్కువ ఫీజు పెంచాలనుకునే పాఠశాలలు నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం అనుమతి పొందాల్సి ఉంటుంది. 15 శాతానికి మించి ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నుంచి అనుమతి అవసరమని ఓ అధికారి తెలిపారు. అయితే.. ఈ స్కూళ్లు అనుమతి తీసుకోకుండానే ఫీజులు పెంచినట్లు వెల్లడించారు.

# ఉత్తరప్రదేశ్‌ను వణికించిన పిడుగులు

మొదటిపేజీ తరువాయి

వరదల కారణంగా యూపీలో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. బుధవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. వేరువేరు ప్రాంతాల్లో పడిన పిడుగుల కారణంగా 38 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో ఓ మహిళ, చిన్నారులు కూడా ఉండడం విషాదకరం. పిడుగుపాటు వల్ల ప్రతాప్‌గఢ్‌లో అత్యధికంగా 11 మంది మరణించారు. సుల్తాన్‌పుర్‌లో ఏడుగురు, చందౌలీలో ఆరుగురు, మెయిన్‌పురలో ఐదుగురు, ప్రయాగ్‌రాజ్‌లో నలుగురు, మరికొన్ని జిల్లాల్లో ఒక్కో మరణం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు.

రానున్న ఐదు రోజుల్లో యూపీలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పొరుగు రాష్ట్రాలు సహా కేంద్రపాలిత ప్రాంతాల్లో తీవ్ర వర్షపాతం కొనసాగుతుందని అంచనా వేసింది. కాగా.. ముంబయి నగరంలో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉంది. దీంతో కొన్ని ప్రాంతాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# ప్రపంచంలో ఎత్తైన కనుమపై డ్రోన్ పరీక్ష

## డ్రోన్ల సామర్థ్యంలో ప్రపంచ రికార్డు




ముందడుగు జాతీయం

బెంగళూరుకు చెందిన న్యూస్పేస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీస్ సంస్థ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన కనుమగా పేరున్న లద్ధాఖ్‌లోని ఉమ్‌లాంగ్ లా పాస్ వద్ద డ్రోన్‌ను విజయవంతంగా పరీక్షించింది. దీనిని ఈ శ్రేణి డ్రోన్ల సామర్థ్యంలో ప్రపంచ రికార్డుగా చెబుతున్నారు. ఇది దాదాపు 25 కిలోల పేలోడ్ తీసుకొని.. 100 కిలోల టేకాఫ్ సామర్థ్యంతో పని చేసింది.

ఓ ఆంగ్ల పత్రికకు ఆ కంపెనీ సీఈవో సమీర్ జోషీ స్వయంగా ఈవిషయాన్ని వెల్లడించారు. ఈ డ్రోన్ పనిచేసే పరిధి కూడా చైనాకు చెందిన డీజేఐ ఫ్లైకార్ట్ 30 రకం కంటే చాలా మెరుగ్గా ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ 24న చైనా డీజేఐ డ్రోన్లను మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద ప్రదర్శించింది. అయితే తమ డ్రోన్ సముద్రమట్టం కంటే దాదాపు 6,200 మీటర్ల ఎత్తులో కూడా విజయవంతంగా ఎగిరిందని న్యూస్పేస్ సీఈవో పేర్కొన్నారు.

100 కేజీల అత్యధిక టేకాఫ్ శ్రేణిలో న్యూస్పేస్ డ్రోన్‌దే ప్రపంచ రికార్డని జోషీ వెల్లడించారు. తమ డ్రోన్లు సైనిక, పౌర అవసరాలకు బాగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. "ఈ డ్రోన్ల రవాణాకు, విపత్తు నిర్వహణ, సహాయక చర్యలు, మెడికల్ రిలీఫ్ సేవలకు మెరుగ్గా ఉపయోగపడుతుంది" అని జోషీ పేర్కొన్నారు.



# ఐదు ఉద్యోగాలకు వెయ్యి మందికి పైగా హాజరు

## తొక్కిసలాట జరిగి కిందపడ్డ అభ్యర్థులు

ముందడుగు గుజరాత్:

దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుంది. ఐదు ఉద్యోగాల కోసం వెయ్యి మందికిపైగా అభ్యర్థులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో జాబ్ ఇంటర్వ్యూలో తొక్కిసలాట లాంటి గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గుజరాత్‌లోని భరూచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 9న అంకలేశ్వర్‌లోని హోటల్ లార్డ్స్ ప్లాజాలో ఒక కెమికల్ సంస్థ వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించింది. షిఫ్ట్ ఇన్‌ఛార్జ్, ప్లాంట్ ఆపరేటర్, సూపర్‌వైజర్, ఫిట్టర్, మెకానికల్, ఎగ్జిక్యూటివ్ జాబ్స్ కోసం వెయ్యి మందికిపైగా తరలివచ్చారు.

రెజ్యూమ్ కాపీలను చేతుల్లో పట్టుకున్న అభ్యర్థులు క్యూలో వేచి ఉన్నారు. హోటల్ గేటు నుంచి లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో తోపులాట జరగడంతో తొక్కిసలాట వంటి పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా రైలింగ్ ఒంగిపోగా దాని పై నుంచి కొందరు కిందపడ్డారు. ఈ నేపథ్యంలో గందరగోళానికి దారితీసింది.

# నేను మాట్లాడటానికి ప్రభుత్వ అనుమతి లేదు

మొదటిపేజీ తరువాయి



వివాదాస్పదమయ్యారు ఖేద్కర్. ఆమె తన ప్రైవేటు ఆడీ కారుకు సైరన్, మహారాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్, వీఐపీ నంబర్ ప్లేట్లను అనుమతి లేకుండా వాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆమెను మహారాష్ట్ర ప్రభుత్వం వాసిమ్‌కు బదిలీ చేసింది. వాస్తవానికి ప్రొబేషన్‌లో రెండేళ్లపాటు ఉండే జూనియర్ అధికారులకు ఈ సౌకర్యాలు లభించవు.

ముందడుగు
శనివారం, 12-7-2024, హైదరాబాద్.

### పాముతో ఫోటో దిగాలని మిత్రులు బలవంతం

## పుట్టినరోజు నాడే పాము కాటు గుర్తై యువకుడు మృతి

ముందడుగు:
ఓ యువకుడు తన పుట్టినరోజు నాడు పాము కాటుకు గుర్తై మృతి చెందాడు. తన పుట్టినరోజు సందర్భంగా స్నేహితులతో కలిసి బయటకు వెళ్లాడు. ఈ సమయంలో పాముతో ఫొటో దిగాలని మిత్రులు బలవంతం పెట్టారు. దీంతో విషసర్పాన్ని యువకుడు చేతిలో పట్టుకున్నాడు. కాటు వేయడంతో మరణిచాడు. వివరాల ప్రకారం..ఈ ఘటన మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో చిఖాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చిఖిలీలోని గజానన్ నగర్‌లో నివాసం ఉంటున్న సంతోష్ జగ్దాలే (31) జన్మదిన వేడుకలను మొదటగా కుటుంబ సభ్యులు, బంధువులు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. గజానన్ నగర్ నుంచి అతని స్నేహితులు ఇద్దరు వచ్చారు. స్నేహితులిద్దరూ సంతోష్‌ని



బయటకు వెళ్లి పుట్టినరోజు జరుపుకోవాలని కోరారు. స్నేహితులిద్దరూ కోరడంతో సంతోష్ వారితో కలిసి బయటకు వెళ్లాడు. పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సమయంలో.. ఓ మిత్రుడు సంతోష్ ను పాముతో ఫొటో దిగాలని కోరాడు. సంతోష్ చేతిలో విష పామును పెట్టేందుకు ప్రయత్నించాడు. స్నేక్ ఫ్రెండ్ సలహా మేరకు సంతోష్ విషసర్పాన్ని చేతిలోకి తీసుకోగా పాము అతడి చేతికి కాటు వేసింది. దీంతో స్నేహితులిద్దరూ కలిసి అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లగా.. సంతోష్ శరీరంలో పాము విషం వ్యాపించడంతో మృతి చెందాడు. ఈ ఘటనతో సంతోష్ కుటుంబంలో విషాదం నెలకొంది. బాధితుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిత్ర స్నేహితులు ఆరిఫ్ ఖాన్, ధీరజ్ పండిట్కర్‌లపై కేసు నమోదు చేశారు.

PhonePe

## హైదరాబాద్‌లో ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే నాలెడ్జ్ సదస్సు గ్రాండ్ సక్సెస్

ముందడుగు హైదరాబాద్:
భారతదేశపు అగ్రగామి డిజిటల్ పేమెంట్స్ ప్లాట్‌ఫారం ఫోన్‌పే హైదరాబాద్‌లో కాన్‌ఫ్లూయెన్స్, కనెక్ట్ 2024 అనే రెండు ఫ్లాగ్‌షిప్ ఈవెంట్లను కలిపి తన పేమెంట్ గేట్‌వే సదస్సును విజయవంతంగా నిర్వహించింది. SMEలు, అవగాహన భాగస్వాములను శక్తివంతం చేసే దిశగా నిర్వహించిన ఈ అవగాహన, నెట్‌వర్కింగ్ సదస్సుకు ఈ రంగంలో అగ్రగాములుగా ఉన్న సంస్థలు, ఔత్సాహికులు, టెక్నాలజీ నిపుణులు హాజరయ్యారు. . వెబ్ డెవలపర్లు, ఐటి సొల్యూషన్ స్ట్రాటజిస్టులు, ERP కన్సల్టంట్ల కోసం రూపొందించిన ఫోన్‌పే PG కాన్‌ఫ్లూయెన్స్ ఫోన్‌పే PG పార్టనర్ ప్రోగ్రాంలోని విశిష్టతలను అందించింది.

కనెక్ట్ సదస్సులో ప్రసంగించిన హెరిటేజ్ ఫుడ్స్ సీఇఓ శ్రీదీప్ కేశవన్ మాట్లాడుతూ, "వ్యాపార సంస్థలు విజయవంతం కావడానికి నేడు అనేక రకాలైన వనరులు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో వ్యాపార సమస్యకు ఒక్కో ప్రత్యేకమైన పరిష్కారం అందుబాటులో ఉండవచ్చు కానీ తమ వినియోగదారులు ఏమి కోరుకుంటున్నారనే విషయాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

## హైదరాబాద్‌లో తొలి స్టోర్ ప్రారంభించిన రివర్



ముందడుగు హైదరాబాద్:
బెంగళూరుకు చెందిన విద్యుత్ వాహనాల ఉత్పత్తిదారు అయిన రివర్ సంస్థ.. నిజాంల నగరమైన హైదరాబాద్‌లో తన తొలి స్టోర్ ప్రారంభించింది. ఇండి స్కూటర్లు, యాక్సెసరీలు, మెర్చండైజ్ లాంటి సేవలన్నింటినీ రివర్ స్టోర్‌లో అందించేందుకు వీలుగా ఈ స్టోర్‌ను సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. కూకట్‌పల్లిలో శ్రీ రాజరాజేశ్వర ఈవీ మొబిలిటీ సహకారంతో వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ స్టోర్ ఉంది. ఈ సందర్భంగా రివర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అరవింద్ మణి మాట్లాడుతూ, "బెంగళూరులో మా మొట్టమొదటి స్టోర్ విజయవంతం అయిన తర్వాత, హైదరాబాద్ లో ప్రారంభించడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము. తెలంగాణలో ఎలక్ట్రిక్ స్కూటర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. హైదరాబాద్ నుంచి వచ్చిన ముందస్తు ఆర్డర్లే అందుకు నిదర్శనం. శైలి, సౌలభ్యం రెండింటినీ కలిపి అందిస్తూ, ఈ ప్రాంతంలో రివర్ ఇండీని ఒక విలక్షణమైన వాహనంగా నిలపడం మా లక్ష్యం. అసాధారణ కస్టమర్ అనుభవానికి ప్రాధాన్యమిస్తూ వచ్చే రెండేళ్లలో 100 నగరాలకు విస్తరించాలని యోచిస్తున్నాం" అని తెలిపారు.

జూలై 12న ప్రారంభం కానున్న త్రీ ఎం పేపర్ బోర్డ్ లిమిటెడ్ వారి

## రూ.39.83 కోట్ల ఐపీఓ

THREE M PAPER BOARDS LIMITED

ముందడుగు హైదరాబాద్:
ముంబై నగరానికి చెందిన త్రీ ఎం పేపర్ బోర్డ్స్ లిమిటెడ్ ప్రధానంగా రీసైకిల్డ్ పేపర్ ఆధారిత కోటెడ్ డూప్లెక్స్ బోర్డ్ ఉత్పత్తులను గత మూడు దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తోంది. ఈ కంపెనీ ఇప్పుడు రూ.39.83 కోట్ల నిధులను ఎస్ఎంఈ ఐపీఓ ద్వారా సేకరించాలని యోచిస్తోంది. ఈ కంపెనీ షేర్లు బీఎస్ఈ లిమిటెడ్ వారి ఎస్ఎంఈ ప్లాట్‌ఫాంపై లిస్ట్ కానున్నాయి. ఈ పబ్లిక్ ఇష్యూ జూలై 12న ప్రారంభమై, జూలై 16న ముగుస్తుంది. ఈ ఇష్యూ ద్వారా సేకరించిన నిధులను వ్యాపార విస్తరణకు.. అంటే ముఖ్యంగా యంత్రాల కొనుగోలు, ఫ్యాక్టరీ భవన విస్తీర్ణం, రుణాల తిరిగి చెల్లింపు, వర్కింగ్ క్యాపిటల్ సమకూర్చుకోవడం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తారు. మొత్తం రూ.39.83 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లో రూ. 10 ముఖ విలువ కలిగిన 55,72,000 ఈక్విటీ షేర్లను కొత్తగా జారీ చేస్తారు. వీటిని ఒక్కొక్కటి రూ.67-69 చొప్పన జారీచేస్తున్నారు. వ్యర్థ ప్లాస్టిక్ ను విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించే ప్లాస్టిక్ ఆధారిత లో ప్రెజర్డ్ బాయిలర్ కొనుగోలుతో సహా మూలధన వ్యయం కోసం రూ.14 కోట్లను ఉపయోగించాలని కంపెనీ యోచిస్తోంది.

## అల్ట్రాగేర్ ఓఎల్ఈడీ సిరీస్ ప్రవేశపెట్టిన ఎల్జీ




ముందడుగు హైదరాబాద్:
27 సంవత్సరాలుగా భారతీయ గృహాలలో నమ్మకమైన పేరు అయిన ఎల్జి లక్ట్రానిక్స్ నాలుగు విభిన్న 27, 34, 39 మరియు 45 అంగుళాలలో ఎల్జి అల్ట్రాగేర్ ఓఎల్ఇడి సిరీస్ను గేమింగ్ మానిటర్లలో సాటిలేని పిక్చర్ నాణ్యత, ఇమ్మర్సివ్ డిజైన్లు మరియు గేమర్లకు అనుగుణంగా అధునాతన ఫీచర్లతో కొత్త ప్రమాణాలను సెట్ చేస్తూ విడుదల చేస్తోంది. దీనిపై ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాకు చెందిన శ్రీ యోజే కిమ్ మాట్లాడుతూ, "మేము అల్ట్రాగేర్ ఓఎల్ఈడి సిరీస్ ను ఆవిష్కరించేటప్పుడు, గేమింగ్ మానిటర్ ఆవిష్కరణలో కొత్త శకాన్ని ప్రకటించడానికి మేము గర్విస్తున్నాము. గతంలో ఎన్నడూ లేని విధంగా గేమింగ్ అనుభవాన్ని అందించేందుకు ఎల్జీ టెక్నాలజీ హద్దులు దాటింది. ఈ మానిటర్లతో, గేమర్లు పనితీరు, నిమజ్జనం మరియు దృశ్య విశ్వసనీయతలో శ్రేష్టతకు తక్కువ ఏమీ ఆశించలేరు. అల్ట్రాగేర్ ఓఎల్ఈడీ సిరీస్ అంతిమ గేమింగ్ అనుభవాన్ని అందించడానికి, పరిశ్రమకు కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడానికి మా అచంచల నిబద్ధతకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

ముందడుగు
శనివారం,
12-7-2024,
హైదరాబాద్.

# ఆ తెగలో 13 ఏళ్లకే గర్భిణీ

## 35ఏళ్ల వయస్సులో పదవ బిడ్డకు జన్మనిచ్చిన మహిళ

ముందడుగు ప్రత్యేకం:
దేశం అభివృద్ధి చెందుతున్న ఇంకా కొన్ని తెగలు అన్ని రంగాలలో వెనకబడే ఉన్నాయి. అలాంటి తెగలలో మధ్యప్రదేశ్ బాలాఘాట్ జిల్లాలోని బైంగా తెగ. జనాభా పెరుగుదలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా మరోవైపు బైంగా తెగకు చెందిన ఓ మహిళ పదవ బిడ్డకు జన్మనిచ్చింది. 35 ఏళ్ల జుగ్తీబాయి బైంగా గిరిజన సంఘం నుండి వచ్చింది. జూలై 8వ తేదీ రాత్రి సిజేరియన్ ఆపరేషన్ ద్వారా ఆమె తన పదవ బిడ్డకు జన్మనిచ్చింది.



ఆమె మొదటిసారి తల్లి అయినప్పుడు తన వయస్సు 13 సంవత్సరాలు. డాక్టర్ అర్చన లిల్హరే మాట్లాడుతూ అంతరించిపోతున్న బైంగా గిరిజనులను సంరక్షించాల్సిన అవసరం ఉన్నందున, మేము వాటిని స్టెరిలైట్ చేయలేదని చెప్పారు. ప్రస్తుతం ఆ మహిళ వయసు 35 ఏళ్లు అని తెలిపారు. కుటుంబం పథకం ప్రయోజనాన్ని పొందేందుకు మహిళ ప్రభుత్వం నుండి ఏ విధమైన ప్రామాణికమైన పత్రాన్ని కలిగిలేదు. సిజేరియన్ తర్వాత ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.

మహిళ జుగ్తీబాయి మొహగావ్ మునిసిపాలిటీలోని మోహగావ్‌లో నివాసి. ప్రసవ నొప్పి రావడంతో మహిళను బిర్సా ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ చిన్నారి చేయి బయటకు రావడంతో సిజేరియన్ కోసం జిల్లా ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆపరేషన్ తర్వాత ఆ మహిళ మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆమెకు ఇది పదో సంతానం. మహిళకు మొదట పుట్టిన ముగ్గురు పిల్లలు చనిపోయారు. కుటుంబంలోని భర్త సంపాదన కోసం బయటికి వెళ్లాడని ఆశా వర్కర్ తెలిపారు. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత ఆ మహిళకు నివసించడానికి స్థలం లేదు. కుటుంబ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది.

### ఏడుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు

35 ఏళ్ల జుగ్తీబాయి తొలిసారిగా ఆడపిల్లకు జన్మనిచ్చింది. ప్రస్తుతం అతని కుమార్తె వయస్సు 22 సంవత్సరాలు... తనకు పెళ్లి అయింది. ఆమె తర్వాత ఒక కుమారుడు 13 సంవత్సరాలు, 9 సంవత్సరాలు, కుమార్తె 8 సంవత్సరాలు, కుమారుడు 6 సంవత్సరాలు, కుమారుడు 3 సంవత్సరాలు, ఇప్పుడు మళ్లీ కొడుకు.

కాగా ప్రసవం తర్వాత రెండు, మూడు నెలల్లోనే రెండో, ఏడో, ఎనిమిదో పిల్లలు చనిపోయారు. పదవ బిడ్డకు జన్మనిచ్చిన మహిళకు ఇద్దరు పిల్లలు తమ తండ్రి వద్ద డబ్బు సంపాదించడానికి బయటకు వెళ్లగా, ఒకరు గ్రామంలో ఆమె అమ్మమ్మతో ఉన్నారు. ఇద్దరు పిల్లలు పొరుగువారి సంరక్షణలో ఉన్నారు. 8-9 సంవత్సరాల కుమార్తెలు తన తల్లితో కలిసి జిల్లా ఆసుపత్రికి వచ్చారు.

# చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న పిపిఎస్ మోటర్స్

ముందడుగు హైదరాబాద్:
దేశంలోని అతిపెద్ద స్ప్రెడ్ ఆటోమొబైల్ సంస్థలలో ఒకటైన, అతి పెద్ద ఆటోమొబైల్ గ్రూప్‌లో భాగమైన పిపిఎస్ మోటర్స్, 40,000 ఫోక్స్‌వేగన్ వాహనాలను విక్రయించటం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందని, తద్వారా ఈ రికార్డ్ నమోదు చేసిన భారతదేశపు మొట్టమొదటి బహుళ-రాష్ట్ర డీలర్‌గా అవతరించినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా పిపిఎస్ మోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజీవ్ సంఘ్వి మాట్లాడుతూ, “ఒకటిన్నర దశాబ్దాలకు పైగా ఫోక్స్‌వేగన్‌తో మా భాగస్వామ్యం ప్రయాణం ఫలవంతమైన కావడం మాకు ఆనందంగా ఉంది. మా కస్టమర్‌లు చూపిన నమ్మకం మరియు అందించిన మద్దతు కారణంగానే పిపిఎస్ మోటర్స్ 40,000 కార్ల విక్రయాల మైలురాయిని




చేరుకోగలిగింది. అందుకు మేము వారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము. భారతదేశంలో విక్రయించబడుతున్న ప్రతి 10వ ఫోక్స్‌వేగన్ పిపిఎస్ మోటర్స్ ద్వారా విక్రయించబడు తుండటంతో పాటుగా ఫోక్స్ వేగన్ యొక్క అతిపెద్ద భాగ స్వామి అయినందుకు మేము గర్విస్తున్నాము" అని అన్నారు.



# బరువు తగ్గడానికి బ్లాక్ కాఫీ

## బ్లాక్ కాఫీలో ప్రోటీన్లతో పాటు ఎన్నో పోషకాలు

## బ్లాక్ కాఫీని ఎలా తయారుచేయాలి

> “ బరువు తగ్గాలనుకునే వారికి బ్లాక్ కాఫీని సరిగ్గా ఉపయోగించడం వల్ల బరువును అదుపులోకి వస్తోంది. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం

ముందడుగు ఆరోగ్యం
పాలు, పంచదార కలిపిన మిల్క్ టీ, మిల్క్ కాఫీ కంటే, బ్లాక్ కాఫీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ బ్లాక్ కాఫీలో ప్రోటీన్లు, విటమిన్-ఇ, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, జింక్, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి.

### శక్తిని పెంచుతుంది

బ్లాక్ కాఫీని తాగుతూ మనం ఎనర్జిటిక్ గా కూడా ఉండొచ్చు. బ్లాక్ తకాఫీలో కెఫిన్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది మనకు తక్షణ శక్తిని అందిస్తుంది. దీంతో మనం అప్పటికప్పుడు ఎనర్జిటిక్ గా అవుతాం. ఈ శక్తి కారణంగా మనకు ఆకలి తగ్గుతుంది. దీని వల్ల మీరు పదేపదే తినకుండా ఉంటారు. అలాగే మీ బరువు కూడా అదుపులో ఉంటుంది.


### బ్లాక్ కాఫీ తయారు

బరువు తగ్గడానికి బ్లాక్ కాఫీని ఎలా తయారుచేయాలంటే.. ముందుగా 1 కప్పు కాచిన నీటిని తీసుకొని కాఫీ పౌడర్ ను కలపండి. బ్లాక్ కాఫీ రెడీ అవుతోంది. దాంతో పాటు ముందుగా 1 కప్పు నీటిని మరిగించి అందులో కాఫీ పొడిని వేసి కలపండి. ఆ తర్వాత కోకో పౌడర్, దాల్చిన చెక్క వేసి కలపండి. ఇది మరిగిన తర్వాత వడగట్టి తాగండి. అంతే.. మీరు బరువు తగ్గాలనుకుంటే మాత్రం బ్లాక్ కాఫీలో చక్కెర కానీ, పాలను కానీ అస్సలు కలపకూడదు.

### ఎప్పుడు తాగాలి

బరువు తగ్గాలనుకునే వారు బ్లాక్ కాఫీని ఖాళీ కడుపుతో అస్సలు తాగకూడదు. ఎందుకంటే ఇది తీవ్రమైన జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. బ్లాక్ కాఫీని బ్రేక్ ఫాస్ట్ చేసిన తర్వాత లేదా దానితో పాటు తాగొచ్చు. మీరు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏంటంటే? కేవలం బ్లాక్ కాఫీ తాగితేనే బరువు తగ్గరు. బరువు తగ్గాలంటే ప్రతిరోజూ వ్యాయామం చేయడంతో పాటుగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కలిగి ఉండాలి.

ముందడుగు
శనివారం, 12-7-2024, హైదరాబాద్.



# ధనుష్‌తో ప్రేమ కథ

'యానిమల్' చిత్రంతో బాలీవుడ్ నాయిక త్రిప్తి దిమ్రి జాతకం ఒక్కసారిగా మారిపోయింది. ఆ సినిమా తర్వాత ఈ భామ డేట్స్ కోసం బాలీవుడ్ అగ్ర దర్శకనిర్మాతలు పోటీ పడ్డారు. ప్రస్తుతం త్రిప్తి చేతిలో అరడజనుకుపైగా భారీ చిత్రాలున్నాయి. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకుంది. ధనుష్ నటిస్తున్న 'తేరే ఇష్క్ మే' చిత్రంలో కథానాయికగా త్రిప్తి పేరును ఖరారు చేశారు. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ధనుష్-ఆనంద్ ఎల్ రాయ్ కాంబినేషన్‌లో వచ్చిన 'రాన్‌జనా' విషాద ప్రేమకథగా ప్రేక్షకుల్ని మెప్పించింది. దాదాపు పదేళ్ల విరామం తర్వాత వీరిద్దరు కలిసి పనిచేస్తుండటంతో 'తేరే ఇష్క్ మే' చిత్రంపై ఇప్పటికే అంచనాలు ఏర్పడ్డాయి. 'రాన్‌జనా' తరహాలోనే వారణాసి నేపథ్య కథాంశంతో 'తేరే ఇష్క్ మే' చిత్రం తెరకెక్కనుందని చెబుతున్నారు. ఈ సినిమాలో ధనుష్ ప్రేమికురాలిగా త్రిప్తి దిమ్రి కనిపించనుంది. అక్టోబర్‌లో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది. త్రిప్తి ద్రిమి నటించిన తాజా చిత్రం 'బ్యాడ్‌న్యూస్' ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

### నాన్ థియాట్రికల్ రికార్డ్స్ బద్దలు కొట్టిన పుష్ప ది రూల్..

# టాప్ ప్రొడ్యూసర్ ఏమన్నారంటే..?




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ (Allu Arjun) టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ (Pushpa The Rule). సుకుమార్ (Sukumar) దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఆగస్టులో రావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తూ.. 2024 డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు.

కాగా ఇప్పుడు పుష్ప 2 హిందీ వెర్షన్ నాన్ థ్రియాట్రికల్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తమిళ నిర్మాత కేఈ జ్ఞానవేళ్ రాజా ఈ మూవీ నాన్ థ్రియాట్రికల్ రైట్స్ రూ.260 కోట్ల భారీ మొత్తం పలికాయి. సింగిల్‌గా లేదా మల్టీ లాంగ్వేజ్ పరంగా చూసుకున్నా నాన్ థ్రియాట్రికల్ రైట్స్ విషయంలో ఈ ఫిగర్ ఇండియన్ సినీ చరిత్రలోనే అతి పెద్దదని చెప్పారు. ఇప్పడీ కామెంట్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి.

ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ షురూ చేసిన బన్నీ టీం.. పుష్ప పుష్ప సాంగ్ లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది.

మరోవైపు రెండో సాంగ్ సూసేకి (Sooseki) కూడా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తోపాటు వేల సంఖ్యలో రీల్స్ నెట్టింట సందడి చేస్తున్నాఇ. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఇది నాన్న నుంచి నేర్చుకున్న పాఠం



దీపిక పదుకొణే ప్రస్తుతం ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నది. తనెంత హ్యాపీగా ఉన్నదో తెలియజేయడానికి, తానున్న ప్రదేశానికి సంబంధించిన ప్రకృతి చిత్రాలను ఫొటోలుగా తీసి, సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తూ తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటున్నది దీపిక. అందమైన ఆకాశం, నందనవనాన్ని తలపించే రంగురంగుల పూల మొక్కలు, గంభీరమైన సముద్రం.. ఇవన్నీ దీపిక ఫొటోలలో దర్శనిమిస్తున్నాయి.

ప్రస్తుతం ఆమె గర్భవతి అన్న విషయం తెలిసిందే. కాన్పుకు చేరువవుతున్న నేపథ్యంలో పుట్టబోయే పాపాయికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నది దీపిక. ప్రకృతి ఒడిలో ఎక్కువ సమయం గడపడం.. అవసరం మేర చిన్న చిన్న ఎక్సర్‌సైజ్‌లు చేస్తూ తన జీవన విధానం గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేసింది. 'ఓ కొత్త ప్రపంచంలోకి వెళ్లిపోయాను. ఇది నా బిజీ లైఫ్‌కు భిన్నమైన ప్రపంచం. ఇక్కడ మనసంతా ప్రశాంతంగా ఉంటుంది. మనసులోకి చెడు ఆలోచనలు రావు. ఎటు చూసినా ఆహ్లాదం.. చుట్టూ కావాల్సినంత స్వేచ్ఛ. ఈ ఆనందానికి కారణం నా మనసే. మన మనసు మన కంట్రోల్‌లో ఉంటే బాధలకు తావుండదు. ఇది మా నాన్న నుంచి నేర్చుకున్న పాఠం' అంటూ చెప్పుకొచ్చింది దీపిక.